నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# కరీంనగర్

సోమవారం 30 అక్టోబర్ 2023
MONDAY, OCTOBER 30, 2023 | KARIMNAGAR | పేజీలు : 16 PAGES

## బీఆర్ఎస్ వస్తే సంక్షేమం కాంగ్రెస్‌ను నమ్మితే అంధకారం



గన్నేరువరం : మహిళా కాంగ్రెస్ మండలాధ్యక్షురాలు గొడుగు శ్రీలతకు గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న వినోద్ కుమార్

.. 16లో

- రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్
- రైతు బంధు ఆపాలని చూసిన కాంగ్రెస్‌కు కర్రు కాల్చి వాత పెట్టాలి
- మానకొండూర్ ఎమ్మెల్యే, చైర్మన్ రసమయి బాలకిషన్
- జనసంద్రంగా మారిన గన్నేరువరం ప్రజా ఆశీర్వాద సభ
- బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు



### మా బతుకుల్లో వెలుగులు నింపిండు

సీఎం కేసీఆర్ ఇస్తున్న పింఛన్ చాలా ఆసరైతంది. గతంల మమ్మల్ని ఏ సర్కారు కూడా పట్టించుకున్న పాపాన పోలేదు. తెలంగాణ రాష్ట్రం వచ్చినంకనే మంచి జరుగుతంది. ఒకప్పుడు నెలంతా బీడీలు చేస్తే రూ.రెండు మూడు వేలు రాకపోయేది. దీంతో ఇల్లు గడుసుడే కష్టమయ్యేది. బీడీ కార్మికుల గురించి ఎన్నడూ ఆలోచించలేదు. కేసీఆర్ సార్ ముఖ్యమంత్రి అయినంక మా బతుకుల్లో వెలుగులు నింపిండు. ఆయన చలువతోనే మాకు పింఛన్ వస్తంది. ప్రతి నెలా ఠంచన్‌గా రూ.2016లు బ్యాంకు ఖాతాల పడుతున్నయ్. ఆర్థిక సమస్యలు చాలా తగ్గిపోయినయ్. బీడీల పైసలతో పాటు పింఛన్ డబ్బులతో ఇల్లు గడుస్తంది. నాకు తెలిసి దేశంల ఒక్క తెలంగాణలనే బీడీ కార్మికులకు పెన్షన్ ఇస్తున్నరు. కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అయితేనే మాకు మరింత మంచి జరుగుతది.

**- కాటబోయిన నిత్య, బీడీ కార్మికురాలు (కొత్తపల్లి)**





# బీడీ కార్మికుల్లో జీవన భృతి వెలుగులు

.. 8లో

- ఉపాధి లేక కార్మిక కుటుంబాల వస్తులు
- స్వరాష్ట్రంలో ఆదుకున్న బీఆర్ఎస్ సర్కారు
- ప్రతి నెలా రూ.2016 పింఛన్
- కొత్తగా టేకేదార్లకు అమలు
- మరో ₹వెయ్యి పెంపునకు సీఎం కేసీఆర్ నిర్ణయం
- వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి అమలు చేస్తామని ఇటీవలే ప్రకటన
- కార్మికులు, టేకేదార్లలో హర్షాతిరేకాలు
- రాష్ట్రంలో జగిత్యాల జిల్లాకే అధిక మేలు
- ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో 1,44,653 మందికి ప్రయోజనం

### నాడు పుర్రె గుర్తుతో ఆగమైన బీడీ పరిశ్రమ



ఒకనాడు ఓ వెలుగు వెలిగిన బీడీ పరిశ్రమ, సమైక్య రాష్ట్రంలో కుచించుకుపోయింది. ముఖ్యంగా కేంద్రంలోని ఎన్‌డీఏ ప్రభుత్వం బీడీ కట్టలపై పుర్రెగుర్తు, శవం గుర్తులు ముద్రించి మహిళలకు ఉపాధి లేకుండా చేయడంతో పాటు వేలాది కుటుంబాలను చీకట్లోకి నెట్టేసింది. ఆదాయం లేక ఇల్లు గడవని దుస్థితిలోకి వెళ్లిపోగా, రాష్ట్రంలోని బీఆర్ఎస్ సర్కారు వారికి వెలుగురేఖగా నిలిచింది. పని కంటే ముందుగా సాయం చేయాలని భావించి ప్రభుత్వం ఏర్పడిన ఆరు నెలల్లోనే కార్మికులందరికీ జీవన భృతి కింద నెలకు ₹1000 పింఛన్‌ను అమలు చేసి జీవితాల్లో వెలుగులు నింపింది. దానిని 2018 నుంచి రూ.2016కు పెంచడం, కొద్దిరోజులుగా టేకేదారులకు సైతం సాయం చేస్తుండడంతో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో 1,44,653 మందికి లబ్ధి కలుగుతున్నది. అయితే, వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి మరో ₹వెయ్యి పెంచుతామని ఇటీవలే సీఎం కేసీఆర్ ప్రకటించగా, కార్మికులు, టేకేదార్లు సంబురపడుతున్నారు. తమ జీవితాలకు ఆర్థిక భరోసానిచ్చిన దేవుడు కేసీఆర్ అంటూ కీర్తిస్తున్నారు.

**- కరీంనగర్, అక్టోబర్ 29 (నమస్తే తెలంగాణ)**

.. 16లో



చిగురుమామిడి : రేకొండ లో కార్యకర్తలకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే సతీశ్ కుమార్

## బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి, సంక్షేమం

- 'కాళేశ్వరం' జలాలతో మెట్టప్రాంతాన్ని సస్యశ్యామలం చేశాం
- అసైన్డ్ భూములకు పట్టాలిచ్చేందుకు కృషి చేస్తాం
- బీఆర్ఎస్ హుస్నాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి వొడితల సతీశ్ కుమార్
- చిగురుమామిడి మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రచారం

.. 16లో

## ఆఖరి అవకాశం

- ఓటు హక్కు దరఖాస్తుకు రేపే తుది గడువు
- 18 ఏళ్లు నిండిన వారంతా సద్వినియోగం చేసుకోవాలి

.. 3లో

## కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటం

.. 5లో



## 3 గంటల కరెంటిచ్చే కాంగ్రెస్సా..? 24 గంటలిచ్చే బీఆర్ఎస్సా

### ఎవరు కావాలో మీరే నిర్ణయం తీసుకోండి

- ఢిల్లీకి గులాం చేసే కాంగ్రెస్, బీజేపీలు మనకు అవసరమా..?
- వాళ్లు అభివృద్ధి నిరోధకులు.. పథకాలకు అడ్డుపడుతున్నరు
- వచ్చే ఎన్నికల్లో గట్టిగా బుద్ధి చెప్పండి
- చొప్పదండి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సుంకె రవిశంకర్

మల్యాల: రాజారాంలో ర్యాలీగా వస్తూ ప్రజలకు అభివాదం చేస్తున్న చొప్పదండి బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే సుంకె రవిశంకర్



- ఎమ్మెల్యేగా గెలిచాక చల్లూరును మండలం చేస్తాం
- పథకాలను ప్రతి గడపకూ తీసుకువెళ్లాలి
- హుజూరాబాద్‌లో ఎగిరేది గులాబీ జెండానే
- బీఆర్ఎస్ హుజూరాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి
- చల్లూరులో బీజేపీ నుంచి బీఆర్ఎస్‌లోకి భారీగా చేరిక

వీణవంక: చల్లూరులో బీజేపీ నుంచి బీఆర్ఎస్‌లో చేరిన వారితో మండలి విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి